ఆంధ్రపత్రిక

02/07/2025 | Page No: 8

andhrapatrikaa.com

# జన సురక్ష పథకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**అక్కిరెడ్డిపల్లి జూలై 01 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు విడ్స్ సి ఎఫ్ ఎల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జన సురక్ష పథకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడ్ బ్యాంకు మేనేజర్ జి. ఆంజనేయులు మరియు స్థానిక ఎస్బిఐ మేనేజర్ హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జన సురక్ష పథకం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని మరియు పి ఎం ఎస్ బి వై ,పీఎం జె జె బి వై ,మరియు ఏపీ వై. వంటి అనేక విషయాల మీద జన సురక్ష కార్యక్రమంలో విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మొబైల్ ఫోన్లో వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.